# విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇన్స్పైర్, ఇగ్నైట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయండి

- సీఎం రేవంత్ రెడ్డికి తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి
- విద్యార్థుల భవిష్యత్ కోసం 'ఇన్‌స్పైర్, ఇగ్నైట్' శిక్షణలు రాష్ట్రవ్యాప్తంగా అవసరం



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం

శనివారం | 19 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7

# భూముల హద్దులు.. హక్కులపై సమగ్ర పరిశీలన



- రాజారంలో సమగ్ర భూ సర్వేకు శ్రీకారం
- రికార్డులతో క్షేత్ర స్థాయి వివరాల పరిశీలన
- ప్రతి రైతు సర్వేలో భాగస్వామి కావాలి
- తేడాలుంటే వెంటనే అధికారులకు తెలియజేయాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 18:** భూముల హద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన వివరాలను మరింత స్పష్టంగా నమోదు చేసేందుకు తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో సమగ్ర భూ సర్వే ప్రారంభమైంది. భూములపై ఉన్న రెవెన్యూ రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ చేపడుతున్న ఈ సర్వేతో రైతుల భూ వివరాలకు స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. రాజారం గ్రామంలో ప్రారంభమైన సర్వే కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర భూ సర్వేను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతులు స్వయంగా పరిశీలించుకోవడంతో పాటు

మిగతా 2 లో...




# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మంను తీర్చిదిద్దాలి
- ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాను హెచ్ఐవి,ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లోని ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు.ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై

మిగతా 2 లో...

# ఓసి..3 బ్లాక్ ను సింగరేణికి కేటాయించాలి... ఎమ్మెల్యే రాగమయి

- 133 కేవీ వైర్లను ఇంటిపై నుంచి తొలగించండి
- సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి లోని పలు సమస్యలను శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థ ఓ సి..3 గతంలో అవంతిక కంపెనీకి గత 5 సంవత్సరాలు క్రితం వేలంపాటలో వారు దక్కించుకున్నారని, నేటి వరకు ఒక్క పని కూడా మొదలు పెట్టక పోవడంతో,ఆమె ఓసి..3 సింగరేణి అప్పగించాలని తెలిపారు. దీని ద్వారా బొగ్గు ఉత్పత్తి పెరుగుతుందని,ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానికులకు ఉపాధి అవకాశం మెండిగా ఉంటుందని, రాష్ట్రానికి ఆదాయం కూడా వస్తుందని, దీనిని కచ్చితంగా

మిగతా 2 లో...

# ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయి..



- లబ్ధిదారులు ఎంత మంది..?
- ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ అపూర్వ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయి... ఎక్కడెక్కడ ఉన్నాయి.. ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారని క్షేత్ర స్థాయిలో డిప్యూటీ కలెక్టర్ అపూర్వ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని మోటాపురం, సదాశివాపురం, రామచంద్రాపురం గ్రామాలలో పర్యటించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ

మిగతా 2 లో...

## భూముల హద్దులు.. హక్కులపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి...)

సర్వే సిబ్బందికి అవసరమైన పత్రాలు అందించి సహకరించాలని కోరారు. సర్వేలో భాగంగా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, కొలతలు, హక్కుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుబాటులో ఉన్న రికార్డులతో సరిపోల్చనున్నారు. భూ రికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు మధ్య ఏవైనా తేడాలు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు. భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా, సక్రమంగా నమోదు కావడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తే అవకాశాలను తగ్గించవచ్చని తెలిపారు. రైతుల హక్కులకు సంబంధించిన సమాచారం పక్కాగా నమోదైతే భూముల విషయంలో మరింత స్పష్టత ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు సర్వే సమయంలో తమ భూముల వివరాలను పరిశీలించి, హద్దులు లేదా విస్తీర్ణంలో ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రెవెన్యూ, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్, వహిదవేగం, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సర్వే సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇన్స్పైర్, ఇగ్నైట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయండి

**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ప్రేరణాత్మక శిక్షణ అందించిన బృందానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ,సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యార్థులకు అందుతున్న ఈ శిక్షణల ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను, ముఖ్యమంత్రి కి వివరించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, లక్ష్యసాధనపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి శిక్షణ తరగతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందని కోరారు.విద్యార్థులలో మార్పు తీసుకురావడానికి, వారి భవిష్యత్‌ను మరింత బలంగా తీర్చిదిద్దడానికి, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయడం వలన విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.

## ఓసి..3 బ్లాక్ ను సింగరేణికి కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సింగరేణి అప్పగించాలని విన్నవించారు. అదేవిధంగా గతంలో పలు సార్లు చెప్పినప్పటికీ, ఈరోజు 133 కెవి వైర్లు ఇండ్లపై నుండి వెళుతున్నాయని వాటిని ప్రభుత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని తొలగించాలని, గ్రామాల్లో అక్కడక్కడ ఐరన్ పోల్స్ ఉన్నాయని వాటిని కూడా తొలగించాలని, గతంలో వాటి వలన ప్రాణనాష్టం వాటిల్లిందని, వీటిని తొలగిస్తే ప్రాణం నష్టం జరగదని తెలిపారు. అదేవిధంగా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్నప్పటికీ, అన్ని డిపార్ట్మెంట్లు లేకపోవడంతో ఏ పని కావాలన్నా కొత్తగూడెం వెళ్లాల్సి వస్తుందని, దీని ద్వారా సమయం వృధా అవుతుందని, ఖర్చులు అవుతున్నాయని అన్ని శాఖలు జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేపించాలని ఆమె తెలియజేశారు.

## ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయి..

(మొదటి పేజీ తరువాయి...)

స్థలాలను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు అనువుగా ఉన్నాయా లేదా లని క్షేత్ర స్థాయిలో పరిశీలంచారు. గ్రామాల వారీగా ఖాళీ స్థలాలు, లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలను రెవిన్యూ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారుల సంఖ్య ను బట్టి ఇండ్ల స్థలాలు ఇస్తారా.. లేదా ఎన్ని గజాలు ఇస్తారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలం తక్కువగా ఉండి... లబ్ధిదారులు ఎక్కువగా ఉంటే ఎలా నిర్ణయిస్తారని... లబ్ధిదారులను గుర్తించారా లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)



శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత,విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స,అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్, లెప్రసి) డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి.పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది,లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్పా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల ఆరాధ్య దైవం ఎమ్మెల్యే రాగమయి

- **ఐ.ఎన్.టి.యు.సి కోటి**
- **ఓసి.3ను సింగరేణి కి ఇవ్వాలి.. ప్రత్యక్షంగా 2వేలు, పరోక్షంగా 3వేల మందికి ఉపాధి...కోటి**
- **కార్మికుల కోసం ఎల్లవేళలా పని చేస్తాము ఐ.ఎన్.టి.యు.సి**




**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సింగరేణి ఓసి..3 ఏరియా అవంతిక కంపెనీకి ఇచ్చి 5 సంవత్సరాలు అవుతున్న గాని ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు, ఓసి 3ని సింగరేణికి అప్పగించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు అభ్యర్థన అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో, దీనివలన చాలామందికి ఉపాధి జరుగుతుందని, సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ సి 3 అవంతిక కంపెనీకి వేలంలో వెళ్లడం వలన ,పనులు మొదలు పెట్టడమే కాకుండా సింగరేణికి దానిని అప్పగిస్తే ప్రత్యక్షంగా 2వేల మందికి, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి దొరుకుతుందని,35 సంవత్సరాలు వరకు బొగ్గు పని కాలం ఉంటుందని, ఎంతోమందికి ఉపాధి చూపించిన సింగరేణి అవుతుందని,సింగరేణి దక్కాలని ఆయన గతంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, డైరెక్టర్ పా,గతంలో జనరల్ మేనేజర్,ప్రస్తుతం ఉన్న జనరల్ మేనేజర్ కు కచ్చితంగా సింగరేణికే ఓసి 3 ని అప్పగించాలని విన్నవించుకున్నారు. సింగరేణికి అప్పజెప్పడం వల్ల ఓసి స్త్రీలో 150 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఉంటుంది కాబట్టి, ద్వారా బ్యారియల్ కోల్ నష్టపోకుండా సింగరేణి తీసుకుంటుందని, దీని ద్వారా సింగరేణికి లాభం 10 మిలియన్ టన్నుల బొగ్గు ఆదావుతుందని తెలిపారు. కార్మికుల కోసం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సింగరేణి కేటాయించాలని అసెంబ్లీలో చెప్పడంతో, ఆమెకు సింగరేణి పట్ల, కార్మికుల పట్ల, ఉన్న అభిమానం కార్మికుల కోసం ప్రయాసపడే ఆమెకు సింగరేణి కార్మికులంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. ఈ విధంగా అసెంబ్లీలో ప్రస్తావించటంతో సింగరేణి అందరి కార్మికుల తరఫున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగరేణిలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడా సందడి

- **క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్**



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** సింగరేణిలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల సంయుక్తంగా ఫుట్ బాల్ , లాంగ్ టెన్నిస్ ,స్విమ్మింగ్ నిర్వహించారు. పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సానుకూల ఆలోచన విధానం పెంపొందుతుందని తెలిపారు.క్రీడలు వ్యక్తిగత జీవితంలో ఉత్సాహాన్ని , క్రమశిక్షణను పెంచడంతో పాటు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయని అన్నారు. గెలుపు , ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఎలాంటి గాయాలు,ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటిస్తూ పోటీల్లో పాల్గొనాలని కోరారు. ప్రాంతీయ, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం జి.హరీష్, ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, సముద్రాల సుధాకర్ ఐఎన్టీయూసీ నాయకులు ఎం.డి. రజాక్, తీగల క్రాంతి కుమార్ , స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సందబోయిన శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, యూనియన్ ప్రతినిధులు, వివిధ క్రీడల కెప్టెన్లు, క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పి.వి.ఎన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ... గణనాథునికి ప్రత్యేక పూజలు

- **పాల్గొన్న ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్**



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి ఉద్యోగుల పి.వి.ఎన్ సెంటినరీ కాలనీలో కొలువుదీరిన గణేష్ మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్. వారు మాట్లాడుతూ సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో కుల , మతాలకు అతీతంగా కాలనీ కుటుంబ సభ్యులందరూ కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కాలనీ కుటుంబ సభ్యులను , గణేష్ కమిటీ సభ్యులను అభినందించారు. వినాయక విగ్రహ దాత దీపిక భాస్కర్ లాల్ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కాలనీలో ఆధ్యాత్మిక శోభ కనపరిచే విధంగా కాలనీ మహిళా సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజా కార్యక్రమాలు , సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అభినందించారు.గణేశుని ఆశీస్సులు కాలనీ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్, చంద్రశేఖర్,నాగ ప్రకాష్ , నరసింహారావు ,కంచ శ్రీనివాస్ , రఘుపతి ,బద్రు,భూక్య రమేష్ ,వీర రాజు,సందీప్, దాసరి శ్రీనివాస్ ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఓసీ-3 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

- జీఎం కార్యాలయానికి అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలి
- మట్టా కు వినతిపత్రం అందించిన ఐఎన్టియుసి కోటేశ్వరరావు



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఓసీ–3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని, అలాగే సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయం ఏర్పాటై దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికీ, ఇంకా అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదని,పేర్కొంటూ సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఆయనకు తెలియజేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అసెంబ్లీలో ప్రస్తావించారు. సత్తుపల్లి ఓసీ–3 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించడం,సత్తుపల్లి జీఎం కార్యాలయానికి అన్ని విభాగాలను ఏర్పాటు చేయడం తదితర సమస్యలను ప్రస్తావించారు.సత్తుపల్లి ప్రాంత సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యేకు సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇలా సమస్యలపై స్పందించినందుకు సింగరేణి కార్మికులందరూ తమకు రుణపడి ఉంటామని, కార్మికుల పక్షాన మాట్లాడినందుకు ప్రతి ఒక్కరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## గణనాధుని మండపంలో మహా అన్నదానం

- 2వేల మంది భక్తులకు అన్నదానం



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్ లోగల శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రులు ఉత్సవాల్లో సందర్భంగా,శుక్రవారం ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రి సందర్భంగా 4వ రోజు కావడంతో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసి, అన్నదాన కార్యక్రమాన్ని, సుమారు 2వేలు మందికి, పలు రకాల వంటకాలతో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానానికి భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు పుచ్చుకొని,ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి,కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## బోనకల్ మండల అభివృద్ధిపై కలెక్టర్ కు వినతి

- ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గ్రామ పంచాయతీల పరిధిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి



**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గ్రామ పంచాయతీ పరిధిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎంపిక ప్రక్రియ కొనసాగితే అర్హులైన పేద కుటుంబాలను గుర్తించేందుకు, స్థానిక సమస్యలను పరిగణనలోకి తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. బోనకల్ మండలంలోని పేద, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

## అక్రమ కేసులతో వేధిస్తున్నారు

- బాధితుల ఆవేదన




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**అక్రమ కేసులతో కూసుమంచి ఎస్ఐ వేధిస్తున్నారని కూసుమంచి మండలం,కేసవాపురం గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాసరావు,రజనీ,మందపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు . ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు వేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పోటు ప్రదీప్,పోటు తిరుమలరావు అనే ఇద్దరు వ్యక్తులు రాళ్ళు, కర్రలతో తమ భూమిలోకి వచ్చి గొడవ చేసారని,పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. పైగా తామే దాడి చేశామంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రదీప్, తిరుమలరావు మాపై కూసుమంచి పోలీసులకు ఫి ర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు . దీంతో తాము ఎఫ్ఐఆర్ కాపీ తీసుకుని డీజీపీ వద్దకు 03.11.2025 న వెళ్లి ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు..ఈ విషయం తెలిసి, కక్ష సాధింపు చర్యగా కూసుమంచి ఎస్సై తమపై అక్రమ సెక్షన్లతో కేసు నమోదు చేసారన్నారు. ఇటీవల ఈ కేసు గురించి ఛార్జిషీట్ వచ్చిందంటూ తమను కోర్టుకు పిలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు.తహశిల్దార్, అర్ ఐ విచారణ చేసి, తమకు వ్యతిరేకంగా, ప్రదీప్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. అబద్ధపు సంఖ్యలతో, ఎస్సారెస్పీ కాలువ ఉన్న భూమిని మట్టి రోడ్డుగా మాత్రమే చూపుతూ అధికారులు తప్పుడు నివేదికలు తయారు చేశారనీ ఆరోపించారు.మాకు జరిగిన ఈ అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేసులను తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## రోగి భద్రత వార్షికోత్సవం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో రోగి భద్రత వారోత్సవాలు 14-09-2026నుండి 29-09-2026వరకు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య సంస్థల్లో రోగుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం,వైద్య సేవల సమయంలో సంభవించే అనుకోని ప్రమాదాలను నివారించడం, భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది రోగి గుర్తింపు, సరైన మందుల వినియోగం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, శస్త్రచికిత్స భద్రత,సురక్షితమైన రక్త మార్పిడి, వైద్య పరికరాల సురక్షిత వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ డి. రామారావు సూచించారు.అలాగే,ఆసుపత్రుల్లో చేతుల పరిశుభ్రత పాటించడం, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించడం, మందుల విషయంలో అప్రమత్తంగా ఉండటం, రోగులకు,సహాయకులకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించడం ద్వారా రోగి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.ప్రతి ఆరోగ్య సంస్థలో పేషంట్ సేఫ్టీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు,సిబ్బందికి శిక్షణ,పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం మరియు ఇతర ఐ ఈ సి కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రోగి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత –సురక్షితమైన వైద్య సేవలే నాణ్యమైన వైద్య సేవలకు పునాది" అని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు పేర్కొన్నారు.

# రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడకాన్ని నియంత్రించాలి

- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఇమ్మడి వాణిశ్రీ
- ముష్టికుంట్ల లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు



**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామం నందు నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో శుక్రవారం రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధిర ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ రుక్మిణి దేవి రైతులకు వరి , చిల్లీ వెజిటబుల్ క్రాప్స్ లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, చీడపీడలు నివారణ మీద ట్రైనింగ్ ఇచ్చారు. ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి వినియోగం తక్కువగా ఉన్నటువంటి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. అదే విధంగా మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఇమ్మడి వాణిశ్రీ మాట్లాడుతూ... రైతులు అధిక మోతాదులో ఎరువుల వాడకాన్ని నియంత్రించి, పంటకు అవసరమైన సిఫారసు మేరకు మాత్రమే వినియోగించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.అలాగే అపరాల సాగును ప్రోత్సహించాలని ఆమె కోరారు.. సమగ్ర పోషక యాజమాన్యం లో రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులను సమతుల్యంగా వాడడం ద్వారా నేల సారం , నేల ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని తెలిపారు. నేలలో సూక్ష్మ జీవుల కార్యకలాపాలను పంట ఉత్పత్తి, నాణ్యతను పెంచుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఎంటోమోలాజిస్ట్ నాగస్వతి , ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు , ఆత్మ డైరెక్టర్ కందుల పాపారావు ,సొసైటీ ఛైర్మన్ బి వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ సీతయ్యా , ముష్టికుంట్ల, లక్ష్మీపురం క్లస్టర్స్ వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవం



**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాల్లో పోషకాహార వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. పోషణ మా కార్యక్రమంలో భాగంగా చొప్పకట్లపాలెం, బోనకల్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మొదటి 1000 రోజుల యొక్క ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీగా నమోదైన దగ్గర నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండు వరకు ఉన్న కాలాన్ని వెయ్యి రోజులుగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఈ రోజులలో తీసుకోవాల్సిన పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. మొదటి రెండు సంవత్సరాలలో బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి 90 శాతం పూర్తవుతుందని, ఈ రెండు సంవత్సరాల కాలంలోనే బిడ్డకు అందించాల్సిన పోషకాహార ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞను తల్లులతో చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ, రమాదేవి, మర్సకట్ల మరియమ్మ, మిరియాల రమాదేవి, రత్నకుమారి, యార్లగడ్డ శిరీష,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :** మండలం లోని బోదులబండ ఉన్నత పాఠశాల లో జరిగిన మండల స్థాయి క్రీడలు శుక్రవారం ముగిశాయి. పీయంఆర్ ట్రస్టు వారి సహాకారంతో మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను బాలుర, బాలికలకు వేర్వేర్ గా నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. అదే విధంగా ఆటలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం లో పలువురు మాట్లాడారు... విద్యార్థులకు పోటీలలో గెలుపు ఓటములు ముఖ్యం : కాదన్నారు. క్రీడల వలన స్నేహా భావం పెంపోందిస్తుదన్నారు. వారిలో ఉన్న క్రీడా స్పూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్ మండల విదాశాఖాధికారి బాలిన చలపతిరావు..సర్పంచ్ కట్టెకోల నాగార్జున, క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.రామకృష్ణ, కన్వీనర్ నిర్మలకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేందర్, యూత్ ప్రతినిధి అనంతు నాగేందర్ గౌడ్, గుండు మహేష్‌గౌడ్' తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమంను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :** అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో వనమహోత్సవం లో భాగంగా ప్రతీ విద్యార్థి అమ్మ కోసం ఓ మొక్క అనే కార్యక్రమం కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శనివారం మండలం లోని 4 కాంప్లెక్స్ పరిధిలోని 65 పాఠశాలలో 4,997 మంది విద్యార్థులు. 4,997 మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి' మొక్క నాటే సమయంలో అమ్మ తో పాటు పోటో దిగి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీవో అమ్మజాన్, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టీ.ఏ.లు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొక్కల పంపిణీ

- ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి
- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి
- విద్యార్థులు మొక్కల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలి
- ఉప సర్పంచ్ బానోతు కొండ
- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులకు అవగాహన



**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు బోనకల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బోనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి మాట్లాడు తూ... ప్రతి విద్యార్థి శనివారం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. మొక్కలను నాటడంతోనే కార్యక్రమం పూర్తికాదని, వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని కోరారు.ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు మొక్కల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని, దాని ఎదుగుదలను పర్యవేక్షిస్తే పర్యావరణ పరిరక్షణలో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. మొక్కల ప్రాధాన్యాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాల స్థాయిలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెంపొందుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపి చంద్, ఉపాధ్యాయు లు ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు మంజూష, వెంకటలక్ష్మి , ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ త్రివేణి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్సీని వెంటనే అమలు చేయాలి

- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి
- పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి




**పాలేరు ఆర్.సి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పీఆర్సీని అమలు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు పీఆర్సీ అమలు చేయకపోవడం, సీపీఎస్‌ను రద్దు చేయకపోవడం పట్ల పిఆర్టియు టీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ కట్టా శేఖర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.కూసుమంచిలో జరిగిన పిఆర్టియు టీఎస్ కూసుమంచి మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీఆర్సీ అమలు ఆలస్యం కావడం, సీపీఎస్ కొనసాగడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు విడుదల కాకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నెరవేర్చి పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు.ప్రభుత్వంలో భాగస్వాములైన ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వంగా తన బాధ్యతను నెరవేర్చాలని కట్టా శేఖర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ కూసుమంచి మండల అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, పిఆర్టియు మాస పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు జి. వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.వి. కృష్ణారావు, సాదె వెంకన్న, రాజశేఖర్, మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులు ఏ. లక్ష్మీనారాయణ, కె. అనంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శోభన్ బాబు, సర్వర్ మియా, కృష్ణ, పాపారావు, కృష్ణవేణి, విజయ, రూపిణి, రవళి, చైతన్య, రాజ్యలక్ష్మి తదితరులు, పిఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకం

- రుణాలు త్వరితగతిన మంజూరు చేయండి.
- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారులు ఉచిత శిక్షణ పూర్తి చేసుకొని, యూనిట్లు మంజూరు ఐనప్పటికీ బ్యాంకు ల ద్వారా రుణ మంజూరు కావడం లేదు అని అట్టి సమస్యను పరిష్కరించాలని, లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని ఈ రోజు కూసుమంచి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూసుమంచి శాఖ మేనేజర్ గారిని లబ్ధిదారులతో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తులు, సాంప్రదాయ కళాకారులకు ఎలాంటి పూచీకత్తు (గ్యారెంటీ) లేకుండా అతి తక్కువ వడ్డీకే రూ.3 లక్షల వరకు రుణం, ఉచిత శిక్షణ అందించే కేంద్ర ప్రభుత్వ పథకం. ఎలాంటి గ్యారెంటీ లేకుండా రెండు విడతల్లో బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేయడం జరుగుతుంది. మొదటి విడతగా రూ. 1 లక్ష, వ్యాపారం విస్తరణకు రెండో విడతగా రూ. 2 లక్షలు అందిస్తారు. ఈ రుణాలపై కేవలం 5 శాతం వడ్డీ మాత్రమే ఉంటుంది.వినతి పత్రం అందించిన వారిలో ఆళ్లగడప నాగభూషణం, ఆళ్లగడప సాగర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## భక్తరామదాసు భక్తి పై విలువైన స్థలం అప్పగింత

- 300 గజాల స్థలం ను రెండు కుటుంబాల దానం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:** స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరం సమీపంలో ఉన్న అత్యంత విలువైన స్థలం ను భక్తి తో మందిరం కు దానం చేశారు. నేలకొండపల్లి కి చెందిన మర్ల అన్నపూర్ణ, సాయిరాం, సాయికృష్ణ, ప్రమీలాదేవి, అనురాధ, స్వాతిశ్రీ లు అనే రెండు కుటుంబాలు హైద్రాబాద్ లో స్థిరపడ్డారు. వీరికి మందిరం కు ఎదురుగా మొత్తం 300 గజాల స్థలం ఉంది. భక్తరామదాసు పై ఉన్న భక్తి తో అత్యంత విలువైన స్థలం ను మందిరం కు అప్పగించాలని రెండు కుటుంబాలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థలం ను రిజిస్ట్రేషన్ చేశారు. ఇరు కుటుంబాల వారు మందిరం లో భద్రాచలం దేవస్థానం సూపరిండెంట్ నిరంజన్ కుమార్ సమక్షంలో పత్రాలను అప్పగించారు. దాతల రెండుకుటుంబాలను పదేళ్ల పాటు భద్రాచలం దేవస్థానంలో ప్రత్య దర్శనం చేసుకునే అవకాశం ను కల్పిస్తూ కార్డు ను అందించారు. అనంతరం మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలను మందిరం నిర్వహాకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందిరం పూజారి సౌమిత్రి రమేష్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ ఘన విజయం

- నూతన అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరరావు
- కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు ఎన్నిక



**బోనకల్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గురువారం జరిగిన ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ విజయఢంకా మోగించింది. 9మంది డైరెక్టర్లకు గానూ ఈ కూటమి 9 మంది డైరెక్టర్లను ఏకపక్షంగా గెల్చుకుంది. ఒక ఎస్సీ డైరెక్టర్ ముందే ఏకిగ్రీవం కాగా మిగిలిన 8 మంది డైరెక్టర్లకు గురువారం ఎన్నికల అధికారి నిర్వహించిన ఎన్నికల్లో 66 మంది మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు తమ ఓట్లను ఉపగించుకోగా అందులో 2ఓట్లు చెల్లనివి గుర్తించారు. అనంతరం లెక్కింపు మాత్రం ఉత్కంఠ భరితంగా సాగింది.పిట్టల నరేష్ ప్యానెల్,గొడుగు క్రిష్ణ ప్యానెల్ తీవ్ర పోటీ పడగా 9 మంది డైరెక్టర్లను గొడుగు క్రిష్ణ ప్యానెల్ పూర్తి మెజార్టీ సాధించి నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరావు( డ్రైవర్ ) తండ్రి అనంతులు ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షుడిగా బూసి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు, సంఘం కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు,డైరెక్టర్లుగా గొడుగు కృష్ణ, పులగం వెంకటకృష్ణ,కొరివి సుబ్బారావు,చట్టు శ్రీను,పిట్టల జీవరాజు,నాగటి లక్ష్మీనారాయణలు నూతన పాలక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి మత్స్య కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు, భవిష్యత్తులో సంఘాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఒంటరి మహిళలకు గ్రామస్తుల అండ

- రూ.7 వేల గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండ అందజేత



**కల్లూరు, సెప్టెంబర్ 18 : ప్రజా జ్యోతి** ఎవరూ లేని ఆగుల్ల రేణుకమ్మ ఒంటరి వృద్ధ మహిళలకు గ్రామస్తుల అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్న కోరుకొండ గ్రామంలో చిన్న గదిలో పోయి పై వంట చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న ఒంటరి పేద మహిళ పరిస్థితిని వీధి మహిళలు, గ్రామ పెద్దలు పుల్లా దాస్, రామారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన పుల్లా దాస్, రామారావు సుమారు రూ.7 వేల సొంత ఖర్చుతో గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండ తో పాటు వంటకు అవసరమైన ఇతర సదుపాయాలను సమకూర్చి అందించారు. ఒంటరి మహిళలకు వంట చేసుకునేందుకు ఇబ్బందులు తొలిగాయి. ఆపదలో ఉన్న వారికి తోడుగా నిలవడం ద్వారా గ్రామస్తులు మానవత్వాన్ని చాటారని స్థానికులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటె పుష్పారావు, గుడిద జానకమ్మ, నాగేశ్వరరావు, రెడ్డి కృష్ణారావు, బిక్షం బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వం అందించిన షూల పంపిణీ

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందించిన షూలను 9వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కందుకూరి శేషమ్మ వెంకట నారాయణ పంపిణీ చేశారు.కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా సామగ్రిని అందిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రిగారి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి శ్రీ తంబురి దయాకర్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ భైరు హరినాథ్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీమతి పొదిల శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## తక్కువ ఖర్చుతో పోషకాహారం.. పోషకాహారం ఆరోగ్యానికి పునాది

- గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలి: సీడీపీఓ నిర్మలా జ్యోతి



**కల్లూరు, సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి** తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇంటి వద్ద తయారు చేసుకుని గర్భిణీలు బాలింతలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల జ్యోతి సూచించారు. రఘునాథగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో సెక్టార్ పర్వేక్షకురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న టీహెచ్ఆర్ ఆహార పదార్థాలతో తయారు చేయగల పలు పోషకాహార వంటకాలను అంగన్వాడీ ఉపాధ్యాయులు ప్రదర్శించారు. వీటిని గర్భిణీలు, బాలింతలు ఆరేళ్లలోపు చిన్నారులకు అందించాలని సూచించారు. మహిళలు, కిషోర్ బాలికల్లో రక్తహీనత నివారణకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్య శాఖ అందించే మందులు, పోషక పదార్థాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సీడీపీఓ సూచించారు. అనంతరం గర్భిణీలకు సంప్రదాయ పద్ధతిలో చీర, సారె, పూలు పండ్లు, గాజులు, సలిమిడితో వడి నింపి సామూహిక సీమంతలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పర్యవేక్షకురాలు సుజాత, సర్పంచ్ సుధారాణి, ఉప సర్పంచ్ కోటేశ్వరి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు రాణా, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయులు రేవతి, పద్మ, ప్రియాంక, మంగమణి, యశోద, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద భక్తుల కోలాహాలాలు

- ఆటపాట, కోలాట, నృత్యాలతో సందడి



**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సింగరేణి మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద భక్తులు కోలాహలం అంతా ఇంతా కాదు. విఘ్నాలు తొలగించి, విజ్ఞానాన్ని పంచె బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి తమ భక్తి శ్రద్ధలను చాటుకుంటున్నారు. మరొక ప్రక్క రాత్రి కాగానే. . ఆయా వీధుల్లోని భక్తులంతా గణేష్ మండపాల వద్దకు చేరుకొని ఆటపాటలతో, కోలాట నృత్యాలతో సందడి చేస్తున్నారు. గేటు కారేపల్లిలో ఏర్పాటుచేసిన మండపాల వద్ద, ఎంతో భక్తిశ్రద్ధలతో కోలాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కారేపల్లి లోని యాదవ నగర్ లో కోలాట నృత్యాలతో ఆ గణపయ్యను కొలుస్తుండగా, బొడ్రాయి సెంటర్, బీసీ కాలనీ, చత్రపతి గణేష్ సెంటర్, గణేష్ సెంటర్, పెద్దమ్మ బజార్, పాత శివాలయం, రైల్వే స్టేషన్ రోడ్డు శివాలయం, భారత్ నగర్, కారేపల్లి శ్రీ వెంకట సాయి నగర్ వెంచర్ లో భక్తులు ఆటపాటలతో ఆనందంగా గడుపుతూ సందడి చేస్తున్నారు.

## ఘనంగా గణనాథుని పూజలు

- అన్నదానంలో పాల్గొన్న ప్రముఖులు





**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)** గణపతి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సురేష్ టెంట్ హౌస్ రోడ్డులో గల,వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై, ప్రత్యేక పూజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజించాలని, నిమజ్జనం రోజు జాగ్రత్తలు పాటించాలి, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రతి ఒక్కరిపై గణనాధుని ఆశీస్సులు ఉండాలని, అభివృద్ధి చెందాలని, అందరూ యూనిటీగా భక్తిశ్రద్ధలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, వార్డు కౌన్సిలర్లు శరత్చంద్ర, జగన్నాథం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బేటీ బచావో – బేటీ పడావో

**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సింగరేణి కేజీబీవీ లో విద్యార్థినులకు మెన్స్ట్రువల్ హైజినే అవేర్నెస్ ప్రోగ్రాము జిల్లా వెల్ఫేర్ అధికారి ఏ. ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికలు, కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం విద్యకు ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ రుతుస్రావం అనేది బాలికల్లో సహజంగా జరిగే శారీరక ప్రక్రియ అని, దీనిపై ఎలాంటి అపోహలు, భయాలు లేదా సంకోచాలు కలిగి ఉండకూడదని అవగాహన కల్పించారు. రుతుస్రావ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శానిటరీ న్యాప్కిన్లను సరైన విధంగా ఉపయోగించడం, నిర్ణీత వ్యవధిలో న్యాప్కిన్లను మార్చడం, ఉపయోగించిన న్యాప్కిన్లను సురక్షితంగా పరిశుభ్రంగా పారవేయడం వంటి అంశాలను వివరించారు.అలాగే రుతుస్రావ సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీటిని వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ కలిగిన పోషకాహారం తీసుకోవడం ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు.బాలికలకు రుతుస్రావ సమయంలో తీవ్రమైన కడుపునొప్పి, అధిక రక్తస్రావం, ఎక్కువ రోజులు కొనసాగడం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలనిసూచించారు. రుతుస్రావం కారణంగా బాలికలు పాఠశాలకు దూరం కాకుండా, వారి విద్య నిరంతరాయంగా కొనసాగేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు సమాజం సహకరించాలని పేర్కొన్నారు.బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడవచ్చని తెలిపారు. మెన్స్ట్రువల్ హైజీపై బాలికలతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల్లో కూడా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ కార్యక్రమానికి షీటమ్ సభ్యులు, డీ హెచ్ ఈ డబ్లు, డి ఎంసీ , ఎస్ డి సమ్రీన్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి . ఝాన్సీ సౌజన్య,ఉపాధ్యాయులు కె.కవిత, ఎం . విజయలక్ష్మి , ఎండ్ . సమీనా కౌసర్, ఎం . స్వాతి, బి . రమ, బి . వసంత, సి హెచ్ . ఝాన్సీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదలపై యూపీఐ ఛార్జీల భారం

- కొండబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి :** యూపీఐ డిజిటల్ లావాదేవీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఛార్జీల విధింపు నిర్ణయంతో పేద ప్రజలపై భారం పడనుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సింగరేణి మండల కార్యదర్శి కె. నరేంద్ర అన్నారు. శుక్రవారం కారేపల్లి లో వారు విలేకరులతో మాట్లాడుతూ, యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులపై కొత్తగా మర్చం ట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రజలు తో పాటు చిన్న వ్యాపారులపై భారం పడనుందన్నారు. రూ.2 వేలు పైబడిన లావాదేవీలకు 0.4 శాతం పన్ను విధించే విధానం అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రా నున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. నల్లధనాన్ని అరికడుతున్నామని దానికి పెద్ద నోట్ల రద్దు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నట్లు అర్భాటంగా ప్రకటించిన ప్రధాని మోడీ నల్లధనాన్ని అరికట్టటంలో విఫలమైనారన్నా రు. అధిక శాతం ప్రజలు డిజిటల్ పేమెంట్ల కు అలవాటు చేసిన కేంద్రం ప్రభు త్వం దానిపై బాదుడు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. యూపీఐ లావాదేవీలపై పన్ను విధించే నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోందని నగదు లావాదేవీలు పెరిగి అనార్ధలకు దారి తీసే ప్రమాధం ఉందన్నారు. చిరు వ్యాపారాలు పెట్రోల్ బంకులలో సహా రోజువారీ జీవితంలో యూపీఐ చెల్లింపులు విస్తృతంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో ఎలాంటి అదనపు భారం పడకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. నల్లధనాన్ని వెలికితీసి ప్రతి పేదవాడి ఖాతాలో డబ్బు లు జమ చేస్తామని గతంలో చెప్పిన కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ.వేల కోట్లు రాయితీలు, బ్యాంకు బకాయిలు మాఫీ లు చేస్తూ పేదలను అప్పుల ఊబిలోనే ఉంచుతుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన యూపీఐ చార్జీల వసూళ్ల నిర్ణయాన్ని విరమించుకోకపోతే ప్రజల్ని ఐక్యం చేసి కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన పోరాటం తీవ్రత చేస్తామని వారు హెచ్చరించారు.

## వినాయకుని ముందు విజ్ఞాన కార్యక్రమం



**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** వినాయక చవితి సందర్భంగా పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో వినాయక విగ్రహం వద్ద గురువారం రాత్రి క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను నగదు రూపంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, సభ్యులు కొండేటి అప్పారావులు అందజేశారు. గ్రామంలో మూడు సెంటర్లలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తుండగా అంబేద్కర్ సెంటర్లో పిల్లలు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రథమ బహుమతిని బోయినపల్లి ఆశ్లేష్ టీమ్, ద్వితీయ బహుమతిని నంజాల ఉత్తేజ్ టీమ్ గెలుపొందారు. వినాయక చవితిని సాంప్రదాయ బద్ధంగా, ప్రకృతి, పర్యావరణాన్ని కలుషితం చేయకుండా జరుపుకోవాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు కోరారు. మనిషిలోని అష్ట అవలక్షణాలను పోగొట్టుకునేందుకు విఘ్నేశ్వరుని పూజించాలని నేడు కార్పోరేట్ కల్చర్ తో వినాయకచవితి సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా అనేక అవలక్షణాలు కనిపిస్తుండడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, కొండేటి అప్పారావు, సిపిఎం రెండవ శాఖా కార్యదర్శి బోయినపల్లి పున్నయ్య, బోయినపల్లి లక్ష్మి, వాణి, బాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పదవి ముఖ్యం కాదు - సేవే ముఖ్యం

- కలకోట పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసులు అందించిన వజీర్
- చిన్నారులంటే ఆయనకు ప్రత్యేక అభిమానం
- సేవకు ముందుండటం ఆయన నైజం
- ప్రజా అభిమానం గల వ్యక్తి షేక్ వజీర్
- చేసిన సేవకు ప్రచారం కోరుకోని వ్యక్తి ఆయన
- విద్యార్థుల అవసరాలకు తన వంతు సహకారం అందించే గుణవంతుడు
- విద్యార్థుల చిరునవ్వు చూడడమే ఆయన తృప్తి
- ఆయన పలకరింపులో చిరునవ్వు ఉంటుంది
- ఆయనే రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్





**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** పదవి ముఖ్యం కాదు , సేవ చేయడమే ముఖ్యం అంటూ రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ అన్నారు. చిన్నారుల సంక్షేమం కోసం తనవంతు సహాయం అందించాలనే తపన.. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వస్తువులను సొంత ఖర్చుతో సమకూర్చడం.. చేసిన సేవకు ప్రచారం కోరుకోకుండా ముందుకు సాగడం.. రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ (ఎస్.కె. వజీర్) సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా పదవి ముగిసిన తర్వాత కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి తనవంతు సహకారం అందిస్తున్నారు.మండలంలోని కలకోట గ్రామంలోని ఎంపీపీఎస్ హెచ్‌డ బ్ల్యా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 65 స్టీల్ గ్లాసులను విద్యార్థులకు అందజేశారు. ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థు లు అల్పాహార సమయంలో రాగిజావ, పాలు తీసుకునేందుకు వీలుగా ఈ గ్లాసులను అందించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సొంత ఖర్చుతో గ్లాసులు అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు వజీర్‌ను అభినందించారు.

**చిన్నారులంటే ప్రత్యేక అభిమానం...**

ఎస్.కె. వజీర్‌కు చిన్నారులంటే ప్రత్యేక అభిమానం ఉందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు సంతృప్తినిస్తుందని ఆయన చెబుతుంటారని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు కోరినప్పుడు స్పందిస్తూ వాలీబాల్, బంతులు, బ్యాడ్మింటన్ తదితర క్రీడా సామగ్రిని కూడా అందిస్తున్నారని తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ, పాలు అందించే సమయంలో ఇబ్బందులు లేకుండా గ్లాసులు, ప్లేట్లు తదితర సామగ్రిని సొంత ఖర్చుతో అందిస్తున్నారని చెప్పారు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల అవసరాలను తెలుసుకుని, తనకు సాధ్యమైన సహాయం చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు చేయడం ఆయన లక్ష్యం...**

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినా వాటిని ప్రచారం చేసుకోవడానికి ఎస్.కె. వజీర్ ఆసక్తి చూపరని స్థానికులు తెలిపారు. “సహాయం చేయడం మన బాధ్యత.. దానికి ప్రచారం అవసరం లేదు” అనే భావనతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. పదవి ఉన్నా లేకపోయినా నాటినుండి నేటి వరకు సేవా కార్యక్రమాలు చేయడం ఆయన లక్ష్యం. రాజకీయ పదవి ఉన్నప్పుడే కాకుండా మాజీ సర్పంచ్‌గా బాధ్యతలు ముగిసిన తర్వాత కూడా ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు తనవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే చిన్న సహాయం కూడా వారి దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, కలకోట కాంప్లెక్స్ హెచ్ఎం దాసరి సునీల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు ప్రీతి, అంజమ్మ, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్‌ను ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని అన్నారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సొంత ఖర్చుతో 65 స్టీల్ గ్లాసులు అందించిన ఎస్.కె. వజీర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు.పదవి ఉన్నా లేకున్నా.. విద్యార్థుల అవసరాల కోసం ముందుకు వస్తూ సేవ చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు. రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య కోరారు.

## యన్నం యూత్ ఆధ్వర్యంలో జిలుగుమాడులో మహా అన్నదానం

- ప్రారంభించిన చైర్పర్సన్ సామేని సుజాత

**మధిర ప్రజా జ్యోతి** గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో యన్నం యూత్ ఆధ్వర్యంలో,వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు రజినీ, నేతృత్వంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం, టౌన్ సీఐ రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.నిర్వాహకులు ముఖ్య అతిథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారంతా తీర్థ ప్రసాదాలు స్వీకరించి గణపతి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మండల ప్రెసిడెంట్ పారుపల్లి విజయ్, టౌన్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వర్లు,ఒకటో వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకట రవి, సూర్యదేవర కోటేశ్వరరావు, కర్నాటి రామారావు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గణనాధుని నిమజ్జనం

- పడమటి లోకారంలో శ్రీ మణికంఠ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**కల్లూరు, సెప్టెంబర్ 18:** ప్రజా జ్యోతి శ్రీ మణికంఠ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పడమటి లోకారం గ్రామంలో గణేశుని నిమజ్జనం సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు పుర మహిళా కౌన్సిలర్ కళ్యాణపు నవ్య కొండలరావు దంపతులు (మాజీ గ్రామ సర్పంచ్ ) ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గణేశుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అన్నదానానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ తండా నాయకులు పాడ్యా వీరాలాల్ నాయక్, నంబూరు రాంబాబు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాడ్యా వినాయక్, గుగులోత్ మణికంఠ, నంబూరి భాను తేజ, శివమణి, మూడు కార్తీక్, హరిప్రసాద్, ఇస్లావత్ సంతోష్, అవినాష్, అన్వేష్,యశ్వంత్, బానోతు తేజ, భూక్య కార్తిక్, పాడ్యా మణికంఠ,పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లపై అధికారుల నజర్.. క్షేత్రస్థాయిలో విచారణ

- పిండిప్రోలులో దరఖాస్తుదారుల అర్హతలపై పరిశీలన
- ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాల తనిఖీ
- ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హుల గుర్తింపు
- పారదర్శకంగా విచారణ పూర్తి చేస్తాం: ఎంపీడీఓ షేక్ షీలా సాహెబ్



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18:** కొత్తగా చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల వివరాలను వివిధ కోణాల్లో పరిశీలిస్తూ అధికారులు విచారణ చేపట్టారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ షీలా సాహెబ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవితో కలిసి పిండిప్రోలులో పర్యటించి దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించారు. అర్హత నిర్ధారణలో భాగంగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుదారుల సమాచారాన్ని తనిఖీ చేశారు. దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులు, ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన వివరాలతో పాటు కుటుంబ సభ్యుల పేర్లపై వాహనాలు ఉన్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించారు. ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్ విధానంలో సరిచూశారు. చేయూత పెన్షన్ పొందేందుకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, అనర్హత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేవలం దరఖాస్తు చేసుకున్నారనే కారణంతో కాకుండా, సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలోనూ ధ్రువీకరించిన అనంతరం అర్హతను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని, విచారణలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు. అర్హుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రక్రియ ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసిన కెసిఆర్



- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బోనకల్ గిరిజన కాలనీవాసులు
- గిరిజనుల ఆత్మగౌరవానికి బాటలు వేసిన కేసీఆర్
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు
- గిరిజన సమస్యలను గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్
- మాజీ జడ్పీటిసి బానోతు కొండ

**బోనకల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** గిరిజనుల సంక్షేమం, అభ్యున్నతి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ బోనకల్ మండల కేంద్రంలోని గిరిజన కాలనీవాసులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపుతో పాటు తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గిరిజనుల ఆర్థిక స్వావలంబన కోసం గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సహకార ఆర్థిక సంస్థల ద్వారా వివిధ ఆర్థిక సహాయ కార్యక్రమాలు అమలు చేసినట్లు వారు గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, విద్య, తాగునీరు, గృహాలు, విద్యాసంస్థలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి ద్వారా గిరిజన ప్రాంతాలకు కేటాయింపులు చేయడం, గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు వెచ్చించడం, గిరిజన విద్యార్థులకు గురుకుల విద్య, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం 2022-23లో ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి రూ.13,412.63 కోట్ల ప్రతిపాదిత కేటాయింపు ఉన్నట్లు నమోదైంది. గిరిజనులకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వ అధికారిక పత్రాలు పేర్కొంటున్నాయి.

### తండాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కెసిఆర్...

గతంలో మౌలిక వసతుల కొరతతో వెనుకబడిన అనేక గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా ప్రజలకు పాలనా అవకాశాలు పెరిగాయని వారు తెలిపారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం 1,750 గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా మారాయి అన్నారు. మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యలను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గిరిజన సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకుంటాయని పేర్కొన్నారు. గిరిజన సమాజం అభివృద్ధి చెందితేనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గిరిజన యువత విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ముందుకు సాగేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, బిఆర్ఎస్ పార్టీ నేతలు వేమూరి ప్రసాద్, గుండపనేని సుధాకర్ రావు, తొండపు వేణు, మోదుగుల నాగేశ్వరరావు, పారా ప్రసాద్, ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, యంగల కనకయ్య, గద్దల వెంకటేశ్వర్లు, తేళ్లూరి రమేష్, గుగులోతు శ్రీను, గుగులోతు స్వామి, జరపలా లావణ్య, తాళ్లూరి జ్యోతి, బానోతు మురళి, జరపలా శివకృష్ణ, గిరిజన కాలనీకి చెందిన నాయకులు, యువత, మహిళలు, పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15 బెటాలియన్ లో ఘనంగా మహా అన్నదానం



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15 బెటాలియన్ లో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు అదనపు కమాండెంట్ ఎ. అంజయ్య పాల్గొని మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పటాలపు కార్యాలయ సిబ్బంది, ఔట్ సోర్సింగ్, హోంగార్డ్స్ సిబ్బందికి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అదనపు కమాండెంట్ మాట్లాడుతూ, అన్ని దానాలలో అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ మహా అన్నప్రసాద కార్యక్రమంలో సహాయ దళాధిపతి బి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఐలు శ్రీ కె.వి. గోపాల్, శ్రీ పి. ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ ఐలు, పటాలపు ఇతర అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, హోంగార్డ్స్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 22వ వార్డులో ఘనంగా వినాయక చవితి అన్నదాన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోట రాంబాబు



**మధిర ప్రజా జ్యోతి** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 22వ వార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోట రాంబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువగణేష్ ఉత్సవ కమిటీ, స్థానిక నాయకులు చల్లా నాగేంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ కోట రాంబాబు వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట రాంబాబు మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో వార్డు, నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగ పూట భక్తులకు ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన యువగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను, చల్లా నాగేంద్ర ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, యువకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి



**మధిర ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని రాయపట్నం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై యువరైతు కూరాకుల అంజన్న బాబు (33) మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అంజన్న బాబు పొలంలో నీరు పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినాడు ఈ ఘటనతో రాయపట్నం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నాడు ఇంటికి పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# సాగర్ కాలువ నుండి గోదావరి జలాలు విడుదల చేయాలి

- వెంకటాపురం సర్పంచ్ పరుచూరి హరినాథ్



**మధిర ప్రజా జ్యోతి** సాగర కాలువ 24వ కిలోమీటరు నుండి ఊటుకూరు మేజర్ ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని వెంకటాపురం సర్పంచ్ పరుచూరి హరినాథ్, శుక్రవారం ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు జేఈ శివ సాగర్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని కోరినారు ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ ఈ నీటి విడుదల ద్వారా ఎండపల్లి, రొంపిమళ్ల, మల్లారం, సిరిపురం, వెంకటాపురం, వంగవీడు మరియు బుచ్చిరెడ్డిపాలెం గ్రామాలలోని వేలాది ఎకరాల ఆయకట్టుకు లబ్ధి చేకూరుతుందని రైతుల పంట పొలాలను కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టి, కాలువకు నీటిని విడుదల చేయాలని రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.